# కరెంట్ అఫైర్స్

**1.** ప్రతిష్ఠాత్మక సౌత్ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ (ఎస్ఐహెచ్‌సీ) 39వ వార్షిక సమావేశాలను 2019 ఫిబ్రవరి 8 నుంచి 10 వరకు ఎక్కడ నిర్వహించారు?

1) ఉస్మానియా విశ్వవిద్యాలయం　2) ఆంధ్రా విశ్వవిద్యాలయం

3) ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం　4) కాకతీయ విశ్వవిద్యాలయం

**2.** తాకట్టులేని వ్యవసాయ రుణాల పరిమితిని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) రూ. లక్ష నుంచి ఎంత మొత్తానికి పెంచుతూ ఇటీవల నిర్ణయం తీసుకుంది?

1) రూ. 1.4 లక్షలు　2) రూ. 1.5 లక్షలు

3) రూ. 1.6 లక్షలు　4) రూ. 1.7 లక్షలు

**3.** ఆంధ్రప్రదేశ్ శాసనమండలి కొత్త ఛైర్మన్‌గా 2019 ఫిబ్రవరి 7న ఎవరు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?

1) మహ్మద్ అహ్మద్ షరీఫ్　2) మహ్మద్ ఇలియాజ్

3) రెడ్డి సుబ్రహ్మణ్యం　4) ఎన్ఎండీ ఫరూక్

**4.** 2018 - 19 రంజీ ట్రోఫీ ఛాంపియన్‌గా నిలిచిన విదర్భ జట్టు కెప్టెన్ ఎవరు?

1) వసీంజాఫర్　2) చంద్రకాంత్ పండిట్

3) ఛతేశ్వర్ పుజారా　4) ఫయాజ్ ఫజల్

**5.** కృష్ణా జిల్లా మచిలీపట్నం ఓడరేవు పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ రోజున శంకుస్థాపన చేశారు?

1) 2019 ఫిబ్రవరి 5　2) 2019 ఫిబ్రవరి 6

3) 2019 ఫిబ్రవరి 7　4) 2019 ఫిబ్రవరి 8

**6.** రంజీట్రోఫీ చరిత్రలోనే అత్యధికంగా 11,775 పరుగులు చేసిన క్రికెటర్ ఎవరు?

1) అమోల్ మజుందార్　2) సచిన్ తెందుల్కర్

3) వసీం జాఫర్　4) అజింక్య రహానే

**7.** 2019 ఫిబ్రవరిలో అమెరికాలోని ఏ రెండు బ్యాంకులు విలీనానికి ఒప్పందం చేసుకున్నాయి?

1) స్టేట్ స్ట్రీట్ కార్పొరేషన్, క్యాపిటల్ వన్ ఫైనాన్షియల్ కార్పొరేషన్

2) బీబీ అండ్ టీ కార్పొరేషన్, సన్ ట్రస్ట్ బ్యాంక్స్ ఐఎన్‌సీ

3) టీడీ గ్రూప్ యూఎస్ హోల్డింగ్స్, పీఎన్‌సీ ఫైనాన్షియల్ సర్వీసెస్

4) మోర్గాన్ స్టాన్లీ, గోల్డ్ మన్ శాచ్స్ గ్రూప్

**8.** 2019 ఫిబ్రవరి 7న ఫిఫా ప్రకటించిన ప్రపంచ ఫుట్‌బాల్ ర్యాంకింగ్స్‌లో భారత్ ఎన్నో స్థానంలో నిలిచింది?

1) 101　2) 102　3) 103　4) 104

**9.** కిందివాటిలో సరైనవి గుర్తించండి.

ఎ) 2019 ఫిబ్రవరి 5, 6, 7 తేదీల్లో మూడు రోజులపాటు ముంబయిలో 2018 - 19 ఆర్థిక సంవత్సరపు ఆరో, చివరి ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్షను ఆర్‌బీఐ నిర్వహించింది.

బి) రెపో రేటు (ఆర్‌బీఐ నుంచి వాణిజ్య బ్యాంకులు తీసుకునే రుణాలపై వసూలు చేసే వడ్డీ రేటు), రివర్స్ రెపో రేటు (బ్యాంకుల నుంచి ఆర్‌బీఐ పొందే నగదుపై చెల్లించే వడ్డీరేటు) లను 25 బేసిస్ పాయింట్ల చొప్పున ఆర్‌బీఐ తగ్గించింది.

సి) దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి, రివర్స్ రెపో రేటు 6 శాతం నుంచి 5.75 శాతానికి తగ్గాయి.

డి) బ్యాంక్ రేటులోనూ పావుశాతం కోత విధించి 6.5 శాతానికి తగ్గించారు. నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్)ని 4 శాతం వద్దే యథాతథంగా ఉంచారు.

1) ఎ, బి మాత్రమే
2) ఎ, బి, సి మాత్రమే
3) ఎ, బి, డి మాత్రమే
4) పైవన్నీ

**10.** 2019 ఫిబ్రవరి 5న 'సేఫర్ ఇంటర్నెట్ డే' సందర్భంగా మైక్రోసాఫ్ట్ విడుదల చేసిన 3వ డిజిటల్ సివిలిటీ ఇండెక్స్ ప్రకారం డిజిటల్ నాగరికతలో భారత్ ఎన్నో స్థానంలో నిలిచింది?

1) 4
2) 5
3) 6
4) 7

**11.** పౌర విమానయాన శాఖ నూతన కార్యదర్శిగా నియమితులైన ప్రభుత్వరంగ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా అధిపతి ఎవరు?

1) ఆర్ఎన్ చౌబే
2) ప్రదీప్ సింగ్ ఖరోలా
3) శైలేష్ శర్మ
4) రాధేశ్యామ్

**12.** ప్రపంచంలో ఎల్పీజీ (లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్)ని అత్యధికంగా వినియోగించే దేశాల్లో భారత్ స్థానం?

1) 1
2) 2
3) 3
4) 4

**13.** 2019 ఫిబ్రవరి 5, 6 తేదీల్లో 'ఆసియా ఎల్పీజీ సదస్సు-2019'ని ఎక్కడ నిర్వహించారు?

1) దిల్లీ
2) ఢాకా
3) కొలంబో
4) బీజింగ్

**14.** కిందివాటిలో సరైనవి.

ఎ) క్రైస్తవ మత గురువు పోప్ ఫ్రాన్సిస్ యూఏఈ (యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్)లో పర్యటించిన తొలి పోప్‌గా ఇటీవల రికార్డు సృష్టించారు.

బి) 2019 ఫిబ్రవరి 5న యూఏఈ రాజధాని దుబాయ్‌లోని జయెద్ స్పోర్ట్స్ సిటీ స్టేడియంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పోప్ ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.

1) ఎ మాత్రమే
2) బి మాత్రమే
3) ఎ, బి సరైనవి
4) ఏదీకాదు

**15.** బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన 20 ఏళ్ల లోపు వయసున్న 20 మంది యంగ్ అచీవర్స్ జాబితాలో చోటుపొంది 'యోనో ఎస్‌బీఐ 20 అండర్ ట్వంటీ' అవార్డు గెలుచుకున్న తెలుగు రాష్ట్రాలకు చెందినవారు ఎవరు?

1) మహ్మద్ అలీ హసన్ (తెలంగాణ), పోతునూరి లయ (ఆంధ్రప్రదేశ్)
2) చావా పార్థసారధి (తెలంగాణ), బంటుపల్లి స్వాతి (ఆంధ్రప్రదేశ్)
3) ఇబ్రహీం ముస్తఫా (తెలంగాణ), మీనంపల్లి రేణుక (ఆంధ్రప్రదేశ్)
4) బిజ్జం బాలమోహన్ (తెలంగాణ), పోతుల మణికుమారి (ఆంధ్రప్రదేశ్)

**16.** 2019 - 20 ఆర్థిక సంవత్సర ఆంధ్రప్రదేశ్ ఓటాన్‌అకౌంట్ బడ్జెట్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి ఎంతమొత్తం కేటాయించారు?

1) రూ. 33,182.64 కోట్లు
2) రూ. 34,182.61 కోట్లు
3) రూ. 35,182.61 కోట్లు
4) రూ. 36,182.65 కోట్లు

**17.** వరంగల్ కేంద్రంగా పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏపీజీవీబీ) నూతన ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?

1) ఆర్. శ్రావణ్ రెడ్డి
2) కె. ప్రవీణ్ కుమార్
3) ఎల్. సంగీతరావు
4) పి. ప్రకాష్ కుమార్

**18.** భారత్‌లో నేపాల్ రాయబారిగా ఎవరు నియమితులయ్యారు?

1) దీప్‌కుమార్ ఉపాధ్యాయ 2) మనోజ్ భండారి
3) ఆశిష్ కోయిరాలా 4) నీలాంబర్ ఆచార్య

**19.** దేశంలోనే మొదటిసారిగా దివ్యాంగుల హక్కుల చట్టం - 2016 కింద కోర్టుహాల్‌ను 2019 ఫిబ్రవరిలో ఎక్కడ ప్రారంభించారు?

1) ఒడిశా 2) ఆంధ్రప్రదేశ్ 3) తెలంగాణ 4) కేరళ

**20.** 2019 ఫిబ్రవరి 5న చైనాలో ఏ నూతన సంవత్సరాదిని జరుపుకున్నారు?

1) వృషభనామ సంవత్సరం 2) వృశ్చికనామ సంవత్సరం
3) మత్స్యనామ సంవత్సరం 4) వరాహనామ సంవత్సరం

**21.** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?

1) ఫిబ్రవరి 1 2) ఫిబ్రవరి 2 3) ఫిబ్రవరి 3 4) ఫిబ్రవరి 4

**22.** డిజిటల్ లావాదేవీలకు భరోసా కల్పిస్తూ రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రారంభించిన అంబుడ్స్‌మన్ వ్యవస్థ ఏరోజు నుంచి అమల్లోకి వచ్చింది?

1) 2019 జనవరి 30 2) 2019 జనవరి 31
3) 2019 ఫిబ్రవరి 1 4) 2019 ఫిబ్రవరి 2

**23.** కిందివాటిలో సరైనవి.

ఎ) ఆవుల సంరక్షణ, వాటి సంతాన వృద్ధికోసం కొత్తగా 'రాష్ట్రీయ కామధేను ఆయోగ్' పేరిట ఓ కమిషన్ ఏర్పాటుకు కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపింది.

బి) వ్యవసాయ మార్కెట్ మౌలిక నిధి (ఏఎంఐఎఫ్)ని రూ. 2 వేల కోట్లతో సృష్టించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. నాబార్డ్ ద్వారా ఈ నిధిని సృష్టిస్తారు.

సి) సినిమాటోగ్రఫీ చట్ట సవరణలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని ద్వారా హరియాణాలో ఉన్న ఎన్‌ఐఎఫ్‌టీఈఎం, తంజావూరులోని ఐఐఎఫ్‌పీటీ లకు జాతీయ విద్యా సంస్థల హోదా లభిస్తుంది.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఎ, సి మాత్రమే 4) పైవన్నీ

**24.** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశిథరూర్ ఇటీవల ఏ రాష్ట్ర మత్స్యకారులను నోబెల్ శాంతి పురస్కారానికి సిఫార్సు చేశారు?

1) పశ్చిమ్ బంగ 2) ఆంధ్రప్రదేశ్ 3) కేరళ 4) తమిళనాడు

**25.** ఉపరితలం నుంచి ఉపరితలం పై లక్ష్యాలను ఛేదించగల స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణి నాసర్‌ను 2019 జనవరి 24న ఏ దేశం విజయవంతంగా పరీక్షించింది?

1) పాకిస్థాన్ 2) ఉత్తర కొరియా 3) చైనా 4) దక్షిణ కొరియా

**26.** 2019 జనవరి 29న దిల్లీలో మరణించిన కేంద్ర మాజీ మంత్రి జార్జి ఫెర్నాండెజ్ కిందివాటిలో ఏ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించలేదు?

ఎ) రక్షణ శాఖ బి) రైల్వే శాఖ
సి) పరిశ్రమల శాఖ డి) విదేశాంగ శాఖ

1) బి మాత్రమే 2) బి, సి మాత్రమే 3) డి మాత్రమే 4) బి, డి మాత్రమే

**27.** ఫార్మాలిన్ వాడుతున్నారన్న ఆరోపణలతో ఆంధ్రప్రదేశ్ చేపలపై గతంలో విధించిన నిషేధాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఎత్తివేసింది?

1) తెలంగాణ 2) బిహార్ 3) గుజరాత్ 4) ఉత్తర్‌ప్రదేశ్

**28.** 16వ లోక్‌సభ చివరి, బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయసభల సభ్యులను ఉద్దేశించి పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఏ రోజున ప్రసంగించారు?

1) 2019 జనవరి 29 2) 2019 జనవరి 30
3) 2019 జనవరి 31 4) 2019 ఫిబ్రవరి 1

**29.** భారత్‌లో ఇప్పటికే అమలవుతోన్న వాట్సాప్ ఫార్వర్డ్ మెసేజ్ గరిష్ఠ పరిమితి (ఒకేసారి గరిష్ఠంగా ఐదుగురికి మాత్రమే పంపే వీలు) విధానం ఏ రోజు నుంచి ప్రపంచవ్యాప్తంగా వినియోగంలోకి వచ్చింది?

1) 2019 జనవరి 20 2) 2019 జనవరి 21
3) 2019 జనవరి 22 4) 2019 జనవరి 23

**30.** కిందివాటిలో ఏ భారత కరెన్సీ నోట్ల వాడకాన్ని నేపాల్ తమ దేశంలో నిషేధించింది?

ఎ) రూ. 100 బి) రూ. 200 సి) రూ. 500 డి) రూ. 2000

1) ఎ, బి మాత్రమే 2) ఎ, బి, సి మాత్రమే
3) బి, సి, డి మాత్రమే 4) పైవన్నీ

**31.** ఆర్థికశాఖ బాధ్యతల్ని తాత్కాలికంగా చేపట్టిన రైల్వేశాఖ మంత్రి పీయూష్ గోయల్ 2019 ఫిబ్రవరి 1న లోక్‌సభలో ఎంత మొత్తం వ్యయ అంచనాలతో 2019 - 20 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు?

1) రూ. 25,84,200 కోట్లు 2) రూ. 26,84,200 కోట్లు
3) రూ. 27,84,200 కోట్లు 4) రూ. 28,84,200 కోట్లు

**వివరణలు**

**9:** రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక రేట్లను పావుశాతం తగ్గించిన నేపథ్యంలో రెపోరేటు 6.25 శాతానికి, రివర్స్ రెపో రేటు 6 శాతానికి దిగివచ్చాయి.

**14:** యూఏఈ రాజధాని అబుదాబి కాగా యూఏఈలోనే అత్యధిక జనాభా కలిగిన నగరంగా దుబాయ్ గుర్తింపు పొందింది. రాజధాని అబుదాబి జనాభాలో రెండో అతిపెద్ద నగరంగా ఉంది.

**సమాధానాలు**

1-1; 2-3; 3-1; 4-4; 5-3; 6-3; 7-2; 8-3; 9-3; 10-4; 11-2; 12-2; 13-1; 14-1; 15-1; 16-3; 17-2; 18-4; 19-3; 20-4; 21-4; 22-2; 23-4; 24-3; 25-1; 26-3; 27-2; 28-3; 29-2; 30-3; 31-3.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**